ప్రజాశక్తి
మంగళవారం 30 సెప్టెంబర్ 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

హోం మంత్రి కాన్వాయ్ అడ్డగింత

- బల్క్ డ్రగ్ పార్క్ నిలుపుదలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్
- సమస్య పరిష్కారమయ్యే వరకు పనులు నిలుపుదల చేస్తామని అనిత హామీ

కాన్వాయ్ అడ్డుకున్న మత్స్యకారులతో మాట్లాడుతున్న హోంమంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో ఉద్రిక్తత నెలకొంది. బల్క్ డ్రగ్ పార్క్ నిలుపుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారులు హోం మంత్రి వంగలపూడి అనిత కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. వాహనాలు వెళ్లకుండా రోడ్డుపై తాటి చెట్టును అడ్డంగా పెట్టి, మత్స్యకారులంతా బైఠాయించారు. పోలీసులు అదుపు చేసే ప్రయత్నం చేయగా మత్స్యకారులు ఎదురు తిరిగారు. తమ ఉనికిని, ఉపాధిని దెబ్బతీసే బల్క్ డ్రగ్ పార్క్ నిలుపుదల చేస్తామని మంత్రి అనిత స్పష్టమైన హామీ ఇచ్చేవరకు కదలనివ్వబోమని మత్స్యకారులు భీష్మించి కూర్చున్నారు. పోలీసులు ఎంత ప్రయత్నించినప్పటికీ, మత్స్యకారులు రోడ్డు దిగలేదు. దీంతో మంత్రి అనిత కారులో నుంచి బయటకు వచ్చి సమస్య పరిష్కారమయ్యే వరకు బల్క్ డ్రగ్ పార్క్ పనులు నిలుపుదల చేస్తామని హామీ ఇవ్వడంతో, మత్స్యకారులు వైదొలిగారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా : అనిత

రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు సోమవారం నాటికి 16వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరానికి సోమవారం హోం మంత్రి అనిత, ఎపిఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, డిఎస్‌పి శ్రీనివాసరావు, నర్సీపట్నం ఆర్‌డిఒ వివి.రమణ, తహశీల్దార్ నరసింహమూర్తితో కలిసి వచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, సిపిఐ నాయకులు రాజాన దొరబాబు, జెడ్‌పిటిటిసి సభ్యులు గోసల కాసులమ్మ, గ్రామ ఎంపిటిసి సభ్యులు పిక్కి సత్తయ్య, మత్స్యకార నాయకులు గోసల సోమేశ్వరరావు, రాజశేఖర్, చోడిపల్లి నగేష్, బైరాగి రాజు, వాసుపల్లి జానకిరామ్, ఉమాదేవి తదితరులు మాట్లాడారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు వల్ల మత్స్యకారుల జీవితాలు బుగ్గిపాలవుతాయని, ఇప్పటికే హెటిరో కంపెనీ కాలుష్యం కారణంగా, మత్స్యకారుల బతుకులు సర్వనాశనం అయ్యాయని, చేపలు నశించిపోయాయని, రాజయ్య పేటలో అనేకమంది అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే మత్స్యకారుల ఉపాధి పూర్తిగా దెబ్బతింటుందని, మత్స్యకారుల ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందని, తక్షణమే రద్దుచేయాలని హోం మంత్రి అనితను కోరారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు తలపెట్టాయని, తాను మాట ఇవ్వడానికి అవకాశం లేదని అయితే గ్రామానికి మిగతా 2లో..

వాణిజ్య అవగాహన సదస్సులో మాట్లాడుతున్న విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్

పరిశ్రమలతో మమేకానికి వాణిజ్య అవగాహనా సదస్సు

కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: వ్యాపారాలను సులభతరం చేసేందుకు, పరిశ్రమలతో మరింతగా మమేకమయ్యేందుకు వాణిజ్య అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. విఎంఆర్‌డిఎ ఎరీనాలో సోమవారం జరిగిన సులభతర వాణిజ్య అవగాహన ప్రాంతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2024లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమల్లోకి తెచ్చిన సంస్కరణలను పరిశ్రమల దృష్టికి తీసుకురావాలన్నది దీని ముఖ్య ఉద్దేశమన్నారు. భూముల కేటాయింపులు చాలా వేగంగా జరుగుతున్నాయని, ప్రాజెక్టులు నెలల్లోనే ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ముందుగా వచ్చే వారికి ప్రోత్సాహకాలతో పాటు నిర్ణీత గడువులోగా, ఒకటిన్నర సంవత్సరంలోగా ప్రాజెక్టుల్లో వాణిజ్య ఉత్పత్తి వస్తే అదనపు ప్రోత్సాహకాలు ఉంటాయని పేర్కొన్నారు.

డీమ్డ్ అప్రూవల్‌పై జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీలో కూడా చర్చించి, అంగీకరించాలని స్పష్టంగా తెలియజేస్తామన్నారు. గత ఏడాది కాలంలో సుమారు రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఈ పెట్టుబడులు కేవలం కాగితాలపై మాత్రమే కాకుండా అనేక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని తెలిపారు. సుమారు 8 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయన్నారు. విశాఖపట్నంలో టిసిఎస్, కాగ్నిజెంట్, ఎఎన్ఎస్ఆర్ ఇతర ఐటి పెట్టుబడులు వస్తున్నందున కేవలం బ్లూ కాలర్ లేదా బ్రౌన్ కాలర్ ఉద్యోగాలు మాత్రమే కాకుండా, వేల సంఖ్యలో వైట్ కాలర్ ఉద్యోగాలు కూడా వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అనకాపల్లిలో కూడా ఈ మధ్యకాలంలో చాలా పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఎన్‌టిపిసితో పాటు, ఎఎంఎన్ఎస్ కూడా ఒక క్యాప్టివ్ పోర్టుతో కొత్త స్టీల్ ప్లాంట్ రానున్నట్లు తెలిపారు. పోర్ట్స్ అఫ్ ఫ్యూచర్‌కు ఐఎల్ఎగా నోటిపై మిగతా 2లో..

అదాని సిమెంట్‌కు అనుమతులు, పబ్లిక్ హియరింగ్ రద్దు చేయాలి

▶ వార్త మెయిన్‌లో..

ప్రత్యేక రేషన్ డిపో మంజూరు చేయాలి గిరిజనుల ఆందోళన

▶ వార్త 8లో..

గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలి

▶ వార్త 7లో..

స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న రామస్వామి

ఇఒఐని తక్షణమే రద్దు చేయాలి

వార్త మెయిన్‌లో..

పలు అభివృద్ధి పనులకు ఆమోదం

జివిఎంసి స్థాయీ సంఘ సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: జివిఎంసి ప్రత్యేక స్థాయీ సంఘ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని స్థాయి సంఘం చైర్మన్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం స్థాయీసంఘ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థాయీ సమావేశంలో 91 అంశాలు అజెండాలో పొందుపరచగా, వాటిని సభ్యులు క్షుణ్ణంగా చర్చించి అన్ని అంశాలను ఆమోదించారని తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి నగరంలో త్వరలో నిర్వహించనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) భాగస్వామ్య సదస్సు-2025కు సంబంధించి సుమారు రూ.27.60 కోట్ల అంచనా వ్యయంతో నగర సుందరీకరణతో పాటు అభివృద్ధి పనులకు, సుమారు రూ.5.3 కోట్ల అంచనా వ్యయంతో ఇతర ఇంజినీరింగ్ అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి, పారిశుధ్య కార్మికుల జీతాలకు సభ్యులు ఆమోదం తెలిపారని చైర్మన్ పేర్కొన్నారు. సమావేశంలో ప్రధాన ఇంజినీర్ పివివి సత్యనారాయణరాజు, ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్, 1వ జోనల్ కమిషనర్ ఇప్పినాయుడు, ఆరో జోనల్ కమిషనర్ విజయశంకర్, పర్యవేక్షక ఇంజినీర్లు సంపత్‌కుమార్, రాయల్‌బాబు, గోవిందరావు, కె.శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఎఎమ్ఒహెచ్‌లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

హోం మంత్రి కాన్వాయ్ అడ్డగింత

చెందిన మత్స్యకారులు ఒక కమిటీగా ఏర్పడితే, దసరా తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దగ్గరకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మత్స్యకారులను మభ్యపెట్టడం, మోసం చేయడం వంటివి ఎన్నడూ చేయనని చెప్పారు. హోం మంత్రి హామీకి మత్స్యకారులు సంతృప్తి చెందలేదు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును నిలుపుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బల్క్ డ్రగ్ పార్కును రద్దు చేయాలి : సిపిఎం

రాజయ్యపేటలో ఏర్పాటుచేయనున్న బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తక్షణమే ప్రకటించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా స్థానిక ప్రజలు, మత్స్యకారుల మనోభావాలను అర్థం చేసుకొని బల్క్‌డ్రగ్ పార్కును రద్దు చేస్తున్నట్లు రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరారు. బల్క్ డ్రగ్ పార్క్ వల్ల సముద్ర జలాల్లో రసాయన వ్యర్థాలు చేరి మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలుగుతుందని, వేలాది మత్స్యకార కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని తెలిపారు. బల్క్ డ్రగ్ పరిశ్రమలు అత్యంత కాలుష్యకరమైనవని, వీటి నుంచి వచ్చే రసాయన వ్యర్థాలు గాలి, నీరు, నేలను విషపూరితం చేస్తాయని, ప్రజల్లో ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మరోగాలు తదితర అనారోగ్య సమస్యలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకమని చెప్పి నేడు మాటమార్చి బల్క్‌డ్రగ్‌పై స్పష్టమైన వైఖరి ప్రకటించకుండా దాటవేత దోరణితో కమిటీ వేస్తామని చెప్పడం స్థానిక మత్స్యకారులను, ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు.

పరిశ్రమలతో మమేకానికి వాణిజ్య అవగాహనా సదస్సు

చేయాలని కొన్ని అభ్యర్థనలు వచ్చాయని, ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రామలింగరాజు, విశాఖపట్నం ఇండస్ట్రీస్ జిఎం ఆదిశేషు, అనకాపల్లి ఇండస్ట్రీస్ జిఎం బికెపి ప్రసాద్, శ్రావణ్ షిప్పింగ్ సంస్థ ప్రతినిధి సాంబశివరావు, విఎఎస్-ఎస్ఐడబ్ల్యుఎ అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్, 8 జిల్లాల పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

డిఎస్‌సిలో సత్తా చాటిన విభిన్న ప్రతిభావంతుడికి సత్కారం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పుట్టకతోనే రెండు చేతులూ అంగవైకల్యం కలిగి, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఎడమ కాలితో పరీక్ష రాసి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన విభిన్న ప్రతిభావంతుడు జామి సింహాచలం నాయుడును విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ అభినందించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి కవిత, సింహాచలం నాయుడును కలెక్టర్ వద్దకు తీసుకురాగా మీటింగు హాలులో సోమవారం శాలువా కప్పి సత్కరించారు. మరింత బాగా కష్టపడి చదవాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టిపాలేనికి చెందిన సింహాచలంనాయుడు ప్రాథమికోన్నత విద్యాభ్యాసం ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలో సాగటంతో లోకల్ కేటగిరీలో ఇక్కడి నుంచే ఎస్‌జిటికి ఎంపికయ్యాడు.

లయోలా హోమ్‌కు నలుగురు వృద్ధుల తరలింపు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కుటుంబ సభ్యుల నిర్లక్ష్యం కారణంగా విశాఖపట్నంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నలుగురు వృద్ధులు గత కొన్నేళ్లగా రోడ్లపై ఉంటూ భిక్షాటన చేస్తున్న సంగతిని గుర్తించి పోలీసులు రెస్క్యూ చేసి ఎయుటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న షెల్టర్‌కు తరలించారు. భీంనగర్ షెల్టర్‌లో ఉన్న వీరిని టూ టౌన్ సిఐ ఎర్రం నాయుడు ఇచ్చిన లేఖతో సోమవారం పెందుర్తిలో ఉన్న లయోలా హోమ్‌కు తరలించినట్లు ఎయుటిడి కార్యదర్శి ప్రగడ వాసు మీడియాకు తెలిపారు. తరలించబడిన వారిలో వి.గాంధీ (80) విజయనగరం, కైలాష్ (70) ఛత్తీస్గఢ్‌లోని దొన్నె గ్రామం, మూడవ వ్యక్తి(75) పేరు ఊరు చెప్పడం లేదు, నాలుగో వ్యక్తి రామకకృష్ణ (74) బెంగుళూరు అని తెలిపారు.

తోపుడు బండ్లను అడ్డుకోవడం అన్యాయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎంవిపి ఎఎస్‌రాజా గ్రౌండ్స్ ప్రాంతంలో రోడ్లపై తోపుడు బళ్లు వ్యాపారం చేసుకోవడానికి జివిఎంసి జోనల్ కమిషనర్ అనుమతి ఇచ్చినప్పటికీ, ఎఎస్ రాజా గ్రౌండ్స్ యాజమాన్యం అడ్డుకోవడం అన్యాయమని సిఐటియు జిల్లా కార్యదర్శి, తోపుడుబండ్ల సంఘం గౌరవాధ్యక్షులు పి.వెంకటరావు పేర్కొన్నారు. దీనిపై విశాఖపట్నం తోపుడు బండ్లు చిల్లర వర్తక కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వెంకటరావు మాట్లాడుతూ, అనేక సంవత్సరాల నుండి ఎఎస్ రాజా గ్రౌండ్, ఇండోర్ స్టేడియం రోడ్డు, ఎంవిపి డబుల్ రోడ్డు, సమతా కాలేజీ రోడ్డులో తోపుడు బండ్లుతో చిల్లర వర్తకం చేసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్న వీధివిక్రయదారులను జివిఎంసి కమిషనర్ తొలగించడం అన్యాయమని విమర్శించారు. తోపుడుబండ్లతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఫుట్ పాత్ ఆక్రమించకుండా,ఏ రోజుకారోజు వ్యాపారం చేసుకుని తోపుడుబండ్లను తీయడానికి జోనల్ కమిషనర్ ఆమోదించినా, ఎఎస్ రాజా గ్రౌండ్ యాజమాన్యం అడ్డుకోవడం విడ్డూరంగా

నిరసన తెలుపుతున్న తోపుడు బండ్ల కార్మికులు

ఉందని విమర్శించారు. 2014 స్ట్రీట్ వెండర్స్ చట్టం ప్రకారం రోడ్డు పక్కన బ్రతికే వీధివిక్రయదారులకు ఉపాధి రక్షణ కల్పించాలని, 137, 151 జిఒ ప్రకారం వెండింగ్ కార్డులు ఇచ్చి, వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దసరా పండగ పూట వీరి కుటుంబాలను రోడ్డుపాలు చేసి పస్తులతో ఉండేటట్టు చేయడం సరికాదని అన్నారు. తక్షణం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరంలో తొలగించిన తోపుడు బండ్లను, బడ్డీలను అదే స్థలాల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తోపుడు బండ్లు చిల్లర వర్తక కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సింహాచలం, సిఐటియు నాయకులు కె.కుమారి, ఎంవిపి సర్కిల్ తోపుడు బండ్లు నాయకులు డి.రవికుమార్, కె.శ్రీనివాసరాజు, 70 మంది తోపుడుబండ్లు కార్మికులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి పక్కా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారి లేదా సిబ్బంది తప్పని సరిగా ఫోన్ ద్వారా సంప్రదించాలని, రీ ఓపెన్ అవుతున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తగిన విధంగా ఎండార్సమెంట్ వేసి ఇవ్వాలని చెప్పారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జెసి మయూర్ అశోక్, డిఆర్ఒ భవానీ శంకర్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 365 వినతులు అందజేశారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 121, జివిఎంసి 124, పోలీస్ శాఖవి 26 ఉండగా, మరొక 94 ఇతర అంశాలకు చెందినవి ఉన్నాయి. దీనిలో భాగంగా కలెక్టర్ గత వారం జరిగిన పిజిఆర్ఎస్‌పై సమీక్ష చేశారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగుపడాలన్నారు. క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాలని సూచించారు. కోర్టు కేసుల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. పి-4 పథకంలో భాగంగా జిల్లాలో గుర్తించిన 64 వేల బంగారు కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 సాధనకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీ శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జికెడి ప్రసాద్‌కు ఎయు విసి అభినందన

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఫ్యాకల్టీ డాక్టర్ జికెడి.ప్రసాదరావును ఎయు విసి రాజశేఖర్ అభినందించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు గుర్రం జాషువా పురస్కారం ప్రదానం చేసిన నేపథ్యంలో సోమవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రసాదరావు 2011లో 'దళిత జర్నలిజం' గ్రంథం, 2015లో 'సామాజిక' గ్రంథాలను వెలువరించారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాల మీద వివిధ పత్రికల్లో వందకు పైగా వ్యాసాలు రాశారు. మరికొన్ని పరిశోధన పత్రాలు ప్రచురించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు, వర్సిటీ ఫ్యాకల్టీ ఆచార్య రాజేంద్రప్రసాద్, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి ఆచార్య జాలాది రవి, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

2న మాంసం దుకాణాలు, జంతు వధశాలలు మూసివేత

జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: జివిఎంసి పరిధిలో అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మాంసం, చేపలు మొదలైన దుకాణాలు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించినట్లు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. అతిక్రమించి ఎవరైనా దుకాణాలను తెరిచి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 231 / 22 O.S. 927 / 13

Between:
Doddi Umavathi ... D.Hr
And:
Gandepalli Venkata Nagaraju & another ... JDRs

వేలం ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా! యాక్రింది షెడ్యూలు స్థిరాస్థి పై కోర్టుతో **తే:17-10-2025దీన ఉదయం 10-30 నుండి సాయంత్రం 5.00 గం॥లు** మధ్యకాలంలో బహిరంగంగా వేలం జరుగును. కావున వేలంపాటలో పాల్గోదలచిన వారు వచ్చి వేలంపాట పాడుకోనవలెనని తెలియజేయ్యడమైనది.

SCHEDULE : Immovable PRoperty at Visakhapatnam Dist GVMC Limits, R.C.C. Building bearing in 200 Sq.yds at Chinna Waltair bearing D.No. 7-14-8 bounded by
East : Vacant Site of Andhra University
West : RCC Building of Y.Vasu
South : RCC Building of B.Pydayya
Northy : Road
DHR Value of Rs. 50,00,000/-
Amin Value of Rs. 40,00,000/-
Date of Sale : 17-10-25
Further hearing : Dt. 24-10-25
(By Court Order)

P.RAMA KRISHNA
Advocate,
Visakhapatnam.
Cell : 9849797137

Visakhapatnam.
Dt. 29-9-2025

PUBLIC NOTICE
IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S. 55/2021

Between:
1. Sri. Vanka Prabhakara Rao and others ... Plaintiffs
And:
1. Smt. Emandi Durgalamma (Died) and others ... Defendants
To:
The legal heirs of Smt. Emandi Durgalamma

PUBLIC NOTICE

Please take notice that the above suit is filed by the Plaintiff against Smt. Emandi Durgalamma and others praying for a permanent injunction against them from interfering with their rights in the suit schedule property situated at Madhurawada village, Visakha patnam. While the suit is pending trial, the 1st Defendant Viz; Smt. Emandi Durgalamma died and it is not known whether she has any legal heirs or not, to represent her interest in the suit. Hence, the legal representatives of Smt. Emandi Durgalamma, if any, are hereby required to attend before the above mentioned Court on 16-10-2025 at 10-30 A.M. in person or through their advocate, for projecting their rights, if any, in the suit failing which, the matters will be decided in their absence.

K.A.PRAKASH,
(A.P.B.C.No.508/1979) ,
Advocate,
Flat No.TF-6,Pavan Khaspa Nivas,
D.No.50-54-10/3, North Extension,
Seethammadhara, Visakhapatnam-13.
Ph. 0891-2748408 / 98483 11443

In the Court of the Senior Civil Judge : Gudur
O.S.No. 25 / 2021

Krishnam Kameswari - Plaintiff
Vs
Chittaluru Srihari - Defendant

Notice to Defendant

Chittaluru Srihari, S/o **Krishnaiah,** residing at Kakumani Layout beside Honda Showroom, Sangam Road, Podalakuru, SPSR Nellore District, Presently residing at Flat No. 101, Door No.7-22-5-A1, Ground Floor, Beach Willa, Kirlampudi Layout, Visakhapatnam.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Nanne Saheb, B.Com., B.L.,
Sk. Riyaz Basha, BA.L., B.L.,
Sk.Khaleel Basha, M.A., L.L.B.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.
సెల్: **93466 01446.**

In the Court of the Senior Civil Judge : Gudur
I.A.No. 30 / 2021
O.S.No. 25 / 2021

Krishnam Kameswari - Petitioner / Plaintiff
Vs
Chittaluru Srihari - Respondent / Defendant

Notice to Respondent / Defendant

Chittaluru Srihari, S/o **Krishnaiah,** residing at Kakumani Layout beside Honda Showroom, Sangam Road, Podalakuru, SPSR Nellore District, Presently residing at Flat No. 101, Door No.7-22-5-A1, Ground Floor, Beach Willa, Kirlampudi Layout, Visakhapatnam.

పై నెంబరున పిటిషనరు / వాది పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్థిని అటాచ్‌మెంట్ బిఫోర్ జడ్జిమెంట్ కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డర్ 38 రూల్ 5 ఆఫ్ సి.పి.సి. ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే24-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Nanne Saheb, B.Com., B.L.,
Sk. Riyaz Basha, BA.L., B.L.,
Sk.Khaleel Basha, M.A., L.L.B.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.
సెల్: **93466 01446.**

రేషన్ డీలర్లపై ఫిర్యాదు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక సర్కిల్ పరిధిలోని రేషన్‌డీలర్లు ప్రతినెలా తొమ్మిదో తేదీ వరకు డిపోలను తెరిచి సరుకులు ఇస్తున్నారని, తర్వాత సరుకులు లేవని మూసేస్తూ కార్డుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు, సిఐటియు నాయకులు డి రమణ, ఐద్వా నాయకులు జి లక్ష్మి ఆరోపించారు. దీనిపై పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతి నెలా 20వ తేదీ వరకు డిపోలను తెరిచి రేషన్ ఇవ్వాల్సిన డీలర్లు, కొద్దిరోజుల తర్వాత సరుకులు లేవంటూ ఇవ్వకపోవడంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతోపాటు దసరా మామూళ్ల పేరుతో కార్డుదారుల నుంచి వసూళ్లకు సిద్ధపడుతున్న నేపథ్యంలో తగు చర్యలు చేపట్టాలని కోరారు.

బ్లీచింగ్ బస్తాల పంపిణీ

ప్రజాశక్తి -తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ దివీస్ సహకారంతో గ్రామపంచాయతీలకు రూ.4లక్షల విలువైన బ్లీచింగ్, సున్నం బస్తాలను అందజేశారు సోమవారం దివీస్ పరిపాలనా విభాగం కార్యాలయంలో ఎంపిడిఒ కెవి నరసింహారావుకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా దివీస్ జిఎం ఎంఎస్ఎన్ రావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పంచాయతీల కార్యదర్శులు, సిఎస్ఆర్ ప్రతినిధులు ఏ శ్రీనివాస్, పి శేఖర్‌బాబు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

ప్రజాశక్తి-వద్దాది : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయరామరాజుపేట తాచేరు వంతెన వద్ద నదిపడి మృతి చెందిన విజయరామరాజుపేట గ్రామానికి చెందిన ఆడారి రోహిత్, వడ్డాది గ్రామానికి చెందిన కళ్ల సత్తిబాబును ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తాచేరు కాజ్‌వేలో కొట్టుకుపోయి మృతి చెందుతున్నారని ఆరోపించారు.

శిథిలమైన వద్దాది విజయరామరాజుపేట వంతెనలు త్వరితగతిన నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే వైసిపి ఆధ్వర్యాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట వైసిపి నాయకులు దొండా నారాయణమూర్తి, జడ్పిటిసి దొండ రాంబాబు, సర్పంచ్ కోరుకొండ కామరాజు, దాడి సూర్య నాగేశ్వరరావు, కోవెల జనార్దన్ రావు తదితరులున్నారు.

బంగారు ఆభరణాలపై రుణాలివ్వాలి

ప్రజాశక్తి -ఆనందపురం: బంగారు ఆభరణాలపై సభ్య రైతులకు తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలను మంజూరు చేయాలని మహాజనసభలో పలువురు కోరారు. సోమవారం వేములవలస పాండురంగ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ రౌతు నాగరాజు అధ్యక్షతన మహాజనసభలో ముందుగా సంఘం ఆర్థిక పరిస్థితులు, రుణాలు, బకాయిలు తదితర అంశాలపై చర్చ జరిగింది.సంఘంలో ప్రస్తుతానికి 1308 సభ్యులుండగా, రైతులకు రూ.2.93 కోట్లు రుణాలిచ్చామన్నారు. వాయిదా మీరిన రుణాలు రూ.34.78 లక్షలు రావాల్సి ఉండగా, సభ్యుల షేరు ధనం రూ.28.55 లక్షలు ఉందని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై రుణాలు, స్వల్పకాలిక రుణ పరిమితినిఎకరాకు రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలని కోరగా, పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని. చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్ దల్లి రాంబాబు, సిఇఒ దశావతారం పాల్గొన్నారు.

మహాజన సభలో మాట్లాడుతున్న పిఏసిఎస్ చైర్మన్

మాస్టర్ ప్లాన్ రోడ్డును మల్లయ్యపాలెం వరకు పొడిగించాలి

అదనపు కమిషనర్‌కు విన్నవిస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి-కొమ్మాది : మధురవాడ జోన్ పరిధిలోని మధురవాడ జంక్షన్ నుండి నగరంపాలెం వరకు వేస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్డును మల్లయ్యపాలెం వరకు పొడిగించాలని పిజిఆర్ఎస్‌లో స్థానిక నాయకులతో కలిసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ మొల్లి హేమలత జివిఎంసి అదనపు కమిషనర్ రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. దినదినాభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో జనాభాతోపాటు ట్రాఫిక్ ఎక్కువగానే ఉంటోందని, ఈ నేపథ్యంలో మాస్టర్ ప్లాన్ రోడ్డ అభివృద్ధితోపాటు, నగరంపాలెం నుంచి మల్లయ్యపాలెం మీదుగా మిథిలాపురం కాలనీ వంద అడుగుల రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు పొడిగించాలని హేమలత కోరారు కార్యక్రమంలో టిడిపి బిసిసెల్ రాష్ట్రకార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వాండ్రాశి అప్పలరాజు, నాగోతి వెంకట సత్యనారాయణ,కానూరు అచ్యుతరావు, మామిడి దుర్గారావు ఉన్నారు.

ఉద్యోగులపై చర్యలకు వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఆస్తి పన్ను విధింపుల్లో ఇళ్ల యజమానుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్న సంబంధిత ఇద్దరు ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. సోమవారం జెడ్సి ఒమ్మి అయ్యప్పనాయుడుకు అతని ఛాంబర్‌లో కలిసి ఫిర్యాదు చేశారు. జివిఎంసి మూడో వార్డు గొల్లలపాలెం కొండ~లు ప్రాంతంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన కల్యాణ మండపం నిర్మాణం పూర్తి చేయాలని, రెల్లివీధిలో శిథిలావస్థకు చేరిన ప్రజా మరుగుదొడ్ల స్థానంలో కొత్తవి పునర్నిర్మించాలని, అదే వీధిలో శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జెడ్సిని కోరారు.

వినతిపత్రం ఇస్తున్న నూకరాజు

పిజిఆర్ఎస్‌కు 14 అర్జీలు

జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 14 అర్జీలు అందినట్లు జెడ్సి ఒమ్మి అయ్యప్ప నాయుడు తెలిపారు ఇంజినీరింగ్, రెవెన్యూకు సంబంధించి చెరో ఐదు, టౌన్‌ప్లానింగ్‌కు మూడు, యుసిడి విభాగానికి ఒక అర్జీ రాగా, వాటిని తదుపరి చర్యలకు సంబంధిత అధికారులకు రిఫర్ చేశామన్నారు.

నేరాలు ఘోరాలు

శారదా నదిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని బోయిలకింతాడ గ్రామానికి చెందిన బర్నికల అప్పలరాజు (35) సోమవారం ఉదయం శారద నదిలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. ఈ ఘటనపై భార్య బర్నికల రత్నం ఫిర్యాదు చేయడంతో దేవరాపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పలరాజు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

చెరువులో పడి విద్యార్థి మృత్యువాత

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని తెనుగుపూడి శివారు రొంగలిపేట గ్రామానికి చెందిన విద్యార్థి పెనగంటి మోహన్‌రావు (15) చెరువులో పడి మృతి చెందాడు. రాతి చెరువులో కాలకృత్యాలు తీర్చుకోనేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. స్థానికులు చెరువు నుండి మృతదేహాన్ని బయటకి తీశారు. మోహన్‌రావు కైలోలి పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. మోహన్‌రావు మృతితో తల్లిదండ్రులు దేవి, వెంకటరమణ కన్నీరుమున్నీరుగా విలపించారు.

గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి 94వ వార్డు అప్పల నరసయ్య కాలనీలో సోమవారం మధ్యాహ్నం వంటగ్యాస్ సిలెండర్ పేలి వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలివి. అప్పలనరసయ్య కాలనీలో పి ఈశ్వరరావు అనే వ్యక్తి ఇంట్లో వంట చేస్తుండగా సిలిండర్ పైపు నుంచి గ్యాస్ లీకవ్వడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి సిలెండర్ పేలిపోయింది దీంతో ఈశ్వరరావుకు కాలు, చేతిపై తీవ్ర కాలిన గాయాలయ్యాయి. వెంటనే గోపాలపట్నం ఆసుపత్రిలో చేర్పించారు.

ప్రమాదం జరిగిన ఈశ్వరరావు ఇంట్లో కార్యక్రమం ఉండడంతో బంధువులు కూడా వచ్చారు. అయితే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు 94వ జనసేన అధ్యక్షురాలు పిన్నింటి పార్వతి, నాయకులు తనకాల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులను పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

46 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి -ములగాడ : పారిశ్రామిక ప్రాంతంలోని ఎకెసి కాలనీ, ఇతర ప్రదేశాల్లో సోమవారం వేకువజామున పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సిఐ గొలగాని అప్పారావు ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో ఇంటింటా సోదాలు నిర్వహించారు. అనుమానిత ఇళ్లల్లో ప్రత్యేక తనిఖీలు చేశారు. ఇద్దరు మహిళల ఇళ్లలో నిల్వ ఉంచిన 46 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని, వారిపై కేసులు నమోదు చేశామని సిఐ అప్పారావు తెలిపారు.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, KAKINADA
I.A.No.1098/2023 in O.S.No.87/2023

Between:
Avanthsa Surya Ratna Krishna Kumar ...Petitioner/Plaintiff
and
Suraneni Sobhanadri Rao & others ...Respondents/Defendants

To: **Respondents**:
R2: Ramesh Naik Adavath, S/o. Teekya Naik Adavath, Flat No.106-B, B.Block, Navya Nulife Apartments, Dairy Hospital Road, Sheela Nagar, Peda Gantyada, Visakhapatnam.
R3: Janaki Rajesh, S/o. Janaki Satyanarayana, D.No.15-3-24/2(2) Padmini Villa, Apartment, Near Century Club, Visakhapatnam.

పై నెంబరు పిటిషన్‌లో 2వ మరియు 3వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.07-10-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహర్ వీధి
కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, KAKINADA
O.S.No.87/2023

Between:
Avanthsa Surya Ratna Krishna Kumar ...Plaintiff
and
Suraneni Sobhanadri Rao & others ...Defendants

To: **Defendants**:
D2: Ramesh Naik Adavath, S/o. Teekya Naik Adavath, Flat No.106-B, B.Block, Navya Nulife Apartments, Dairy Hospital Road, Sheela Nagar, Peda Gantyada, Visakhapatnam.
D3: Janaki Rajesh, S/o. Janaki Satyanarayana, D.No.15-3-24/2(2) Padmini Villa, Apartment, Near Century Club, Visakhapatnam.

పై నెంబరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.07-10-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహర్ వీధి
కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

IN THE HON'BLE COURT OF THE VII TH ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
OS 630/2018

Between
M. Appala Naidu ...**Petitioner/Plf.**
And
M.Srinu & Others
....**Respondents/Defendents**

NOTICE

R 7: Mokara Somi Naidu
S/o. Late Rajanna, D.No.19-14/1-169, Old Raja Rajeswari Peta, Vijayawada, Krishna Dt.
R 8 : Mokara Sankara Rao
S/o. Somi Naidu - Rest do -

పై నెంబరు OS 630/2018 నందు రెస్పాండెంట్లు నెం. 7 & 8 అయిన మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించిననూ మీకు అందని/చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే.28-10-2025దీకి** వాయిదా అయి ఉన్నది. కావున **తే.28-10-2025 ఉ.10:30 గం॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో నదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడగును.

(By Court Order)
A.V.SOMESWARA RAO
Advocate, Visakhapatnam,
Cell: 9395553336
Visakhapatnam
Date:29-09-2025

కన్న కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన

కసాయి తండ్రికి యావజ్జీవ ఖైదు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఐదేళ్ల కన్నకూతురిపై అతి కిరాతకంగా లైంగికదాడికి పాల్పడిన కసాయి తండ్రికి విశాఖ ఫోక్సో న్యాయస్థానం చనిపోయేవరకు కఠినజైలు జీవితాన్ని అనుభవించాలని తీర్పుచెప్పింది. దీంతోపాటు నిందితుడు రూ.10వేలు జరిమానా చెల్లించాలని, లేకుంటే అదనంగా మరో మూడునెలలు సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. జరిమానా సొమ్ములో రూ.ఐదు వేలు బాధిత బాలికకు చెల్లించాలని, మిగతా మొత్తం ప్రభుత్వానికి చెందాలని తీర్పులో స్పష్టం చేశారు.

బాధిత బాలిక తరపు కేసు వాదించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ తెలిపిన వివరాలివి. విశాఖలోని షిప్పింగ్ హార్బర్ ప్రాంతంలో నివాసముంటున్న నిందితుడు పి అప్పన్నకు ఇద్దరు పిల్లలు. ఒక కూతురు,కుమారుడు. కూతురికి ఐదేళ్ల వయసు. గత ఏప్రిల్ 15న రాత్రి 11 గంటల సమయంలో మద్యం మత్తులో భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని తగరపువలస మార్కెట్ యార్డు వద్ద ఇద్దరు పిల్లల్ని దారుణంగా హింసించిన అప్పన్న, అంతటితో ఆగకుండా ఐదేళ్ల బాలికపై సొంత కూతురు అన్న మమకారం కూడా లేకుండా అతి కిరాతకంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. తీవ్ర రక్తస్రావమైన బాలికను కర్టూటక చెందిన ఇద్దరు లారీ డ్రైవర్లు చూసి, సమీపంలోని బంగారం షాపులో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్‌కు విషయం చెప్పగా, అతను స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. నైట్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ రవి వచ్చి బాలికను వైద్యశాలలో చేర్పించారు. అప్పట్లో పరారైన నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు అతనిపై 10 సెక్షన్ల కింద భీమిలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అదనపు పోలీస్ కమిషనర్లు సిహెచ్ పెంటారావు, ఎస్ అప్పలరాజు కేసు దర్యాప్ చేసి, నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. మహిళా కానిస్టేబుల్ పైడితల్లి ప్రాసెక్యూషన్‌కు సహకరించారు. విచారించిన న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో నిందితుడు చనిపోయే వరకు కఠిన కారాగార శిక్ష అనుభవించాలని తీర్పులో వెల్లడించారు.

3 నుంచి భూ రీసర్వే

ఆనందపురంలో నిర్వహిస్తున్న అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం రెవిన్యూ పరిధిలో అక్టోబర్ 3 నుంచి భూముల రీసర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ ఎల్ చేతన్ కుమార్ తెలిపారు. సోమవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి, అవగాహన కల్పించారు. రీసర్వేలో భూముల హద్దులను గుర్తించి, చూపిస్తారని, ఈ మేరకు భూయజమానులు సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి సర్వే బృందానికి సహకరించాలని కోరారు.

అనంతరం 'మీ భూమి మీ హక్కు' నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి గోవింద్, మండల సర్వేయర్ అప్పన్న, విఆర్బ్వ అప్పారావు, ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి సూరిబాబు లోడగలవానిపాలెం సర్పంచ్ లోడగల రమణ, మాజీ వైస్ ఎంపిపి మీసాల సత్యనారాయణ భీమిలి ఎఎంసి డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి ఎంపిటిసి రమాదేవి, నేతలు నారాయణరావు, బమ్మిడి సూర్యనారాయణ,ముడసల శ్రీను పాల్గొన్నారు.

గీతం నర్సింగ్ విద్యార్థుల ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న గీతం నర్సింగ్ విద్యార్థులు

ప్రజాశక్తి-మధురవాడ : ప్రపంచ హృద్రోగ దినోత్సవం సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేషన్ బాలు మాట్లాడుతూ హృద్రోగంతో ఏటా ప్రపంచంలో 20 మిలియన్ల మందిమరణిస్తున్నారన్నారు. మంచి ఆరోగ్య అలవాట్లు, శారీరక వ్యాయామంతో గుండె జబ్బుల నుంచి బయటపడవచ్చన్నారు గీతంతో పాటు మధురువాడలోని శిల్పారామంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలను, రీల్ తయారీ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ఎస్‌విఎల్ పద్మకుమారి, ఆశాపూర్ణా సింఘా సంధాన కర్తలుగా వ్యవహరించారు.

పిల్లల హృద్రోగాలకు
కిమ్స్ కడల్స్‌లో ప్రత్యేక చికిత్స

ప్రజాశక్తి- గాజువాక : గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నపిల్లలకు కిమ్స్ కడల్స్ ఆసుపత్రిలో అధునాతన, ప్రత్యేక వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శాంతిప్రియ అన్నారు సోమవారం ప్రపంచ హృద్రోగ దినోత్సవం సందర్భంగా షీలానగర్ కిమ్స్ఐకాన్ ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ, ఒకపుడు పెద్ద వయస్సు వారికే వచ్చే గుండెజబ్బులు, ఇపుడు పుట్టుకతోనే పిల్లలకు, తర్వాత చిరుప్రాయంలోనూ వస్తున్నాయన్నారు. అటువంటి వారెందరో కిమ్స్ కడల్స్‌లో చికిత్సతో పునర్జన్మ పొందారన్నారు. డాక్టర్ సతీష్‌కుమార్ పెతకంశెట్టి, డాక్టర్ సాయి బలరాంకృష్ణ మాట్లాడుతూ, వెంటిలేటర్, ఎక్మో, హార్ట్ లంగ్ మిషన్‌లాంటి వాటి మీద ఉండి, ఆపరేషన్ తర్వాత కోలుకుని పూర్తి ఆరోగ్యంతో ఉన్న పీడియాట్రిక్ కార్డియాక్ వారియర్స్‌ను సత్కరించారు. డాక్టర్ సంతోష్‌కుమార్ రౌతు, డాక్టర్ నిఖిల్ తెన్నేటి, డాక్టర్ గురుప్రాసద్, డాక్టర్ అనిల్ కుమార్ దాసరి, డాక్టర్ నాగరాజన్ పీడియాట్రిక్ కార్డియాక్ అనస్థీషియాలజిస్ట్ పాల్గొన్నారు

అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ వద్దు

అనుమతులు రద్దు చేసి ఆదుకోండి : జిల్లా కలెక్టర్‌కు జెఎసి వినతి

జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు

ప్రజాశక్తి-గాజువాక: పెదగంట్యాడలో ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనుమతులు రద్దు చేయాలని కోరుతూ, డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ జెఎసి నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పెదగంట్యాడలో 97, 98, 99, 101పి సర్వే నెంబర్లులో అదానీ సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలాన్ని కేటాయించి అక్టోబర్ 8న ప్రజాభిప్రాయ సేకరణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకటన ఇవ్వడంతో, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే గంగవరం పోర్టు కాలుష్యం, డంపింగ్ యార్డ్ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు ఇపుడు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీతో కోలుకోనీయకుండా చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. పెదగంట్యాడలో ఏర్పాటుచేయనున్న ఫ్యాక్టరీలో ప్రతిరోజూ 4.35లక్షల సిమెంట్ బస్తాలు ఉత్పత్తి అవుతాయని, దీనికి ముడిసరుకుగా రోజుకు ఐదువేల టన్నుల స్లాగ్, 2500 టన్నులు సున్నపురాయి, కనీసం 15 రోజులకు నిల్వ ఉంచుతారని, దీని వల్ల కాలుష్యంతో స్థానికులు ఇబ్బందులు పడక తప్పదన్నారు. అంతేకాక సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమౌతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ. 8న ప్రజాభిప్రాయ సేకరణ రోజున తెలియజేస్తే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వార్డు కార్పొరేటర్, గంధం శ్రీనివాసరావు, సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు, మంత్రి శంకర నారాయణ, రామచంద్ర నగర్ అధ్యక్ష కార్యదర్శులు నారాయణరావు, రమణ, నడుపూరు అధ్యక్ష కార్యదర్శులు అచ్చన్నాయుడు, ఎం ప్రసాద్, ఎండ కృష్ణ, స్వతంత్ర నగర్, వాసులు శ్రీ లక్ష్మి, గిరిధర్ పాల్గొన్నారు.

గాజువాక.: అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని వార్వా, నివాస్ నాయకులు కోరారు. సోమవారం డాక్టర్ రమేష్‌కుమార్ ఇంటి వద్ద సమావేశం నిర్వహించి కార్యచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా వార్వా, నివాస్ అధ్యక్షులు తిరునాధ స్వామి మాట్లాడుతూ, అక్టోబర్ 8న ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవాలని నిర్ణయించారు. జిల్లా కలెక్టర్, తహశీల్దార్లను కలిసి వినతిపత్రాలు అందజేయాలని, ఈ ప్రాంతంలోని అన్ని కాలనీల్లో సిమెంట్ ప్యాక్టరీ వస్తే కలిగే నష్టాలపై ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఆదాని గంగవరం పోర్టుతో కాలుష్యకారకంగా మారిన గాజువాక ప్రాంతం, అదానీ సిమెంట్ ఫ్యాక్టరీతో పూర్తిగా ప్రాభవాన్ని, మనుగడకు కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్వా, నివాస్ నాయకులు కె.కిరీటం, ఎజిఎల్ మూర్తి, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

సమావేశమైన వార్వా, నివాస్ నేతలు

గుండె వ్యాధులపై అప్రమత్తత

కేర్, అపోలో ఆసుపత్రుల్లో హృద్రోగ దినోత్సవాలు

హార్ట్‌స్మార్ట్ ప్యాకేజీలను ప్రారంభిస్తున్న కేర్ వైద్యులు

ప్రజాశక్తి- ఆరిలోవ : నిశ్శబ్ద హృద్రోగ ప్రమాదాలతో వయస్సుతో సంబంధం లేకుండా హఠాన్మరణాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో గుండె సంబంధిత వ్యాధులపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ సివి.రావు అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరిలోవ హెల్త్‌సిటీ కేర్ ఆసుపత్రిలో గుండె జబ్బుల పరీక్షలకు రాయితీతో కూడిన ప్యాకేజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సివి.రావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. కేర్ ఆసుపత్రి సిఇఒ మయూఖ్ చౌదరి మాట్లాడుతూ గుండె జబ్బులను ముందుగా గుర్తించేందుకు కేర్ ఆసుపత్రిలో ప్రత్యేక హార్ట్‌స్మార్ట్ ప్యాకేజీని ప్రారంభించా మన్నారు. రూ 999 ప్యాకేజీలో మధుమేహం, కొలస్ట్రాల్, ఇసిజి, టిఎంటి, 2డి ఎకో, టిఎంటి, డాక్టర్ కన్సల్టెంట్ ఉంటాయన్నారు. ప్రజల గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షిం చడం, గుండె వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం లక్ష్యంగా డిసెంబరు నెలాఖరు వరకు ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుందన్నారు.

సకాలంలో గుర్తిస్తే గుండెపోటు నుంచి బయట పడవచ్చు

ఆరిలోవ : సకాలంలో గుర్తించి తగిన చికిత్స చేసుకోవడం, జీవన శైలిలో మార్పులతో ప్రాణాంతక గుండె పోటు నుంచి బయట పడవచ్చని అపోలో ఆసుపత్రి సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్‌లు డాక్టర్ దిబ్యాకుమార్ బారువా, డాక్టర్ ఎన్‌కె.పాణిగ్రహి అన్నారు. సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కైలాసగిరి కొండపై 'డోంట్ మిస్ ఎ బీట్' నినాదంతో అపోలో ఆధ్వర్యంలోవినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒకపుడు వయసుమీరిన వారికే పరిమితమైన గుండెజబ్బులు, ఇపుడు యువకుల్లోనూ వచ్చి ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఉందని, ఈనేపథ్యంలో గుండె పరిస్థితి, దానికి వచ్చే జబ్బుల ప్రమాదాన్ని ముందే గుర్తించేందుకు అపోలో ఆసుపత్రి రాయతీతో కూడిన రూ 999, రూ 3999 రెండు ప్యాకేజీలను ప్రారంభించిందన్నారు. అన్ని వయస్సుల వారు క్రమబద్ధంగా, విధిగా స్క్రీనింగ్ చేసుకోవడం ద్వారా గుండె జబ్బులతో ప్రాణప్రమాదం నుంచి గట్టెక్క వచ్చన్నారు. అనంతరం నిర్వహించిన జుంబా సెషన్‌లో వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంధి ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శశాంక చండూరి, డాక్టర్ జె.కె.త్రివేడది, డాక్టర్ చక్రధర్ పేడాడ, డాక్టర్ రవికాంత్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రాజేష్, డాక్టర్ ఎల్.చక్రధర్, చీఫ్ ఆపరేటింగ్ అధికారి రామచంద్ర, యూనిట్ హెడ్ డాక్టర్ కృష్ణప్రసాద్, మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్యాకేజీ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న అపోలో వైద్యులు

రామాలయాల నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లి, తునివలస గ్రామాల్లో రూ.1.60కోట్లతో నిర్మించనున్న రామాలయాలకు సోమవారం స్థానిక ఎమ్మెలే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యే గంటాను పూలమాలతో స్వాగతించి హారతులిచ్చారు. శంకుస్థాపన అనంతరం పొట్లూరు గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఎం నందీశ్వరరావు ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కె.రమణ మాజీ జడ్పిటిసి కె.దామోదరరావు, మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ ఎస్ రాము, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పి.జగన్నాథం, భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వి నందిని, జి మహేశ్వరరావు, ఆర్‌ఎఎన్ మూర్తి. రామరాజు. పాల్గొన్నారు.

వికలాంగులకు ఉపకరణాల పంపిణీ

వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్న రవితేజ

ప్రజాశక్తి పద్మనాభం: మండల కాంప్లెక్స్ ప్రాంగణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో విశాఖపట్నానికి చెందిన ఎబిలిటీ పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో 12 మంది వికలాంగులకు సోమవారం ఉపకరణాలు పంపిణీ చేశారు వీరిలో నలుగురికి ట్రైసైకిళ్ళు ఒకరికి చంక కర్ర, ఇతరులకు వికలాంగ ఉపకరణాలను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు టిడిపి యువనేత గంటా రవితజే పాల్గొని ఉపకరణాలను అందజేశారు కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కె.నగేష్ కుమార్, నాయకులు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో ఆయుధ పూజ

ప్రజాశక్తి- వేపగుంట : విజయదశమి సందర్భంగా సింహాద్రి అప్పన్న సన్నిధిలో సోమవారం సోమవారం ఆయుధ పూజ వైభవంగా నిర్వహించారు. తాయార్ల సన్నిధిలో వీరలక్ష్మీ ఆరాధనం (మూల పూజలు) ఆయుధ పూజలు. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టిపి. రాజగోపాల్ ఆధ్వర్యంలో, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామా చార్యులు నేతృత్వంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.. పర్యవేక్షణ అధికారి బి. సత్యశ్రీనివాస్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత ఊరేగింపు

ప్రజాశక్తి -పద్మనాభం.: మండల కేంద్రంలో దుర్గామాత నవరాత్రులు పురస్కరించుకొని సోమవారం అమ్మవారిని పురవీధుల్లో మహిళలతో ఊరేగింపు నిర్వహించారు

7న పౌరాణిక నాటక ప్రదర్శన

ప్రజాశక్తి- మాధవధార : విశాఖపట్నం పోర్టు అధారిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 7న శ్రీకృష్ణార్జునయుద్ధం అనే పౌరాణిక నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్టు పోర్టు పెన్షనర్లు తెలిపారు. సాలిగ్రామపురం సీతారామ కల్యాణ మండపంలో 7న సాయంత్రం సాయంత్రం 6 గంటలకు పెన్షనర్ల సంఘం అధ్యక్షులు, కళాకారులు చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆర్థిక సహాయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఉద్యోగులు, అధికారులు, పింఛనుదారులు, కళాకారులు, కళాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అక్రమ లేఅవుట్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : తుమ్మపాల రెవిన్యూ పరిధిలోని కాలువను ఆక్రమించి లేఅవుట్ వేయడం ద్వారా 200 ఎకరాలు పంట పొలాలుల్లో నీట మునుగుతున్నాయని, ఈ అక్రమ లేఅవుట్ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం, రైతుసంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ వెంటనే ఇరిగేషన్ ఏఈకి దీన్ని స్వయంగా పరిశీలించి రెవిన్యూ సహకారంతో వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా కాల్వని మూసివేసి ప్రహరీ గోడ కట్టడం ద్వారా పంట పొలాల్లో అధికమైన నీరు శారద నదిలోకి వెళ్లకుండా ఉండడంతో పంటలు పూర్తిగా మునిగిపోయి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. దీనికి కారణమైన లేఅవుట్ యజమాని రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ పేర్లు చెప్పి ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. బాధ్యత వహించవలసిన ప్రజా ప్రతినిధులు అక్రమమార్కుల కొమ్ము కాయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. లేఅవుట్ యజమాని తిమ్మాపాత్రుని అప్పారావుపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాళ్ల తేలయ్యబాబు, బొడ్డపాటి చిన్న రాజారావు, సిరిసపల్లి అప్పలరాజు, పీలా బుజ్జి, ముత్తా నూకు నాయుడు, గంగిరెడ్ల రమణ, గొంతిని గంగజాలం, 200 మంది రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు, బాధిత రైతులు

సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించండి

ప్రజాశక్తి-అనకాపల్లి : రసాయన ఎరువులు వాడకుండా సహజ సిద్ధంగా పండించే సేంద్రీయ పంటల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అన్నారు.కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలో సబ్బవరం అమృతపాల ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను సోమవారం కలెక్టరు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిమితికి మించి రసాయన ఎరువుల వాడకం, ఆ పంటల వినియోగం వలన పర్యావరణం, మనిషి ఆరోగ్యం ప్రభావితం అవుతాయన్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగు సదుపాయం కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గ్రామస్తులు సోమవారం పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 80 ఏళ్ల చరిత్ర కలిగిన దేవరాపల్లి ఎంపిపి మెయిన్ స్కూల్‌ను యథావిధిగా కొనసాగించాలంటూ డిమాండ్ చేశారు. పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సింది పోయి, దానిని ఎస్ఎఫ్‌గా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమామహేశ్వరి దేవి ఆలయానికి చెందిన ఎండోమెంట్ భూములను రక్షించడంతో పాటు, ఆక్రమణలను తొలగించి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వరదపరెడ్డి లలితా నాయుడు, చొక్కాకుల వెంకటరమణ, కెవి.రమణ, కోరుప్రోలు శ్రీను, గంగవంశం సంతోష్ పాల్గొన్నారు.

ఎస్ఎంఎం నియామకాలపై సమగ్ర విచారణ చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా పరిధిలోని సమగ్ర శిక్షలో ఇటీవల జరిగిన డిప్యూటేషన్లు, నియామకాల ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్ విజయ కృష్ణన్‌కు సోమవారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంపాల వెంకటరమణ, నక్కా శ్రీనుబాబు వినతిపత్రం అందజేశారు. డిప్యూటేషన్, ఫారన్ సర్వీస్‌లో వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టినట్లు స్పష్టమైన ఆధారాలు వున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై సమగ్రంగా విచారం జరిపించి, నియామకాలను రద్దు చేసి, బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.

అలరించిన సంగీత విభావరి

ప్రజాశక్తి-గాజువాక : విశాఖపట్నం శీలానగర్ దరి వైజాగ్ మ్యూజికల్ స్టూడియోలో సుస్వర గీతం పేరుతో ఆదివారం నిర్వహించిన సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. చలపాక అప్పారావు సమర్పణలో వెంకీ గని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వసంధైన పాటలతో సందడిగా సాగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గాయని గాయకులు అద్భుత గీతాలు ఆలపించి శ్రోతలను అలరించారు. ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత అల్లా బెరేకను, సమర్పకులు చలపాక అప్పారావు, కో ఆర్గనైజర్స్ భానుమతి, గీతా లక్ష్మీలను గాయకులు సత్కరించారు. కార్యక్రమంలో అజయ్, సోమేశ్ మహాలక్ష్మి దంపతులు, కళావతి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గాయని గాయకులు పాల్గొన్నారు.

అల్లా బరేకాను సత్కరిస్తున్న గాయనీగాయకులు

రైతును సత్కరిస్తున్న పిఎసిఎస్ పాలకవర్గం, అధికారులు

పిఎసిఎస్‌కు రూ.2.45 కోట్ల నికర లాభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రెండు కోట్ల 45 లక్షల రూపాయలు నికర లాభం వచ్చినట్లు ఆ సంఘ పర్సన్ ఇంచార్జ్ ఎస్.జగ్గా అప్పారావు చెప్పారు. తిమ్మరాజుపేట పిఎసిఎస్ సంఘ సర్వసభ్య సమావేశం సోమవారం జగ్గ అప్పారావు అధ్యక్షతన జరిగింది. 2024-25 సంవత్సరంలో రూ.53.74 టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. సంఘంలో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించిన రైతులను, సంఘంలో డిపాజిట్లు చేసిన వారిని పాలకవర్గ సభ్యులు సాలువా కప్పి జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కాండ్రేగుల రమణ, బీశెట్టి గంగాధర్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, ఎస్ శివ బాపు నాయుడు, కాండ్రేగుల జోగినాయుడు, సంఘ మాజీ అధ్యక్షులు ఎస్ పరశురాము, కాండ్రేగుల అప్పారావు, సంఘ సీఈఓ ఐఎస్ మహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.హాకీ

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆర్డీఎస్ఎస్ బ్రేకర్ పనుల కారణంగా తుమ్మపాల సెక్షన్, 33/11 కేవీ అల్లిఖానుడిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఈనెల 30న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2గంటల వరకూ 24 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కశింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీలను సకాలంలో సరియైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 232 ఫిర్యాదులు వచ్చాయి.

జిల్లా పోలీసు కార్యాలయంలో 32

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 32 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు18, కుటుంబ కలహాలు 2, మోసాలు 2, ఇతర విభాగాలకు చెందినవి 10 ఉన్నాయి. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని ఎస్పి ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

దళితుల భూములు ఆన్‌లైన్ చేయాలని ధర్నా

సిపిఎం ఆధ్వర్యాన సచివాలయం వద్ద ధర్నా చేస్తున్న బాధిత దళితులు

ప్రజాశక్తి-యస్.రాయవరం : మండలంలోని పెదగుమ్ములూరులో దళితుల డి పట్టా భూములను ఆన్‌లైన్ చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన పెద్ద గుమ్ములూరు సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ మాట్లాడుతూ 2005లో దళితులకు ఇచ్చిన డి పట్టా భూములను ఆన్లైన్ చేయాలని ఈ ఏడాది జులై 14న అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించగా, ఆ నెల 20వ తేదీనే సర్వేకి పంపించడం జరిగిందని తెలిపారు. అప్పుడు ఉన్న సర్వేయర్ దత్తగిరి సర్వే చేసి సర్వే రిపోర్టు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రెండు నెలల తర్వాత డి.పట్టా సాగుదారులు ఎవరైతే ఉన్నారో వారు సాగులో లేరని, తప్పులు మొక్కలు ఉండటం వల్ల సర్వే చేయలేకపోతున్నామని ఎండార్స్‌మెంట్ ఇవ్వడం దారుణమన్నారు. అగ్రవర్ణాల వారి కొమ్ము కాస్తున్న విఆర్ఓను వెంటనే సస్పెండ్ చేసి దళితులకు ఇచ్చిన పట్టాలని ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వీఆర్వో నూకరాజు మీద అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. దళితులు పక్షాన కాకుండా అగ్రకులాల పక్షాన ఉండడం జరుగుతుందని పేర్కొన్నారు. 513 నుంచి 570 వరకు ఉన్న సర్వే నెంబర్లలో అగ్రకులాస్తులకు ఇచ్చిన భూములను ఆన్లైన్ చేశారని, దళితులు భూములను మాత్రం ఆన్లైన్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఓ, తహశీల్దారు ఇద్దరు కుమ్మక్కు కావడం వల్ల దళితులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. తక్షణమే దళితుల భూములు ఆన్‌లైన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి లక్ష్మి, పిల్లి రాజులమ్మ, పులగల తలుపులు, దిర్సాల కృష్ణంరాజు, ఏనుగుపల్లి భాస్కర్, పోలవరపు అప్పారావు, షేక్ హుస్సేన్, ఎస్‌కె బేబీ తదితరులు పాల్గొన్నారు

వికలాంగునికి సరుకులు ఇవ్వని డీలర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : వికలాంగునికి ప్రతి నెల వారి ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా సరుకులు ఇవ్వని రేషన్ డీలర్‌పై రాజాం గ్రామానికి చెందిన వికలాంగుడు నడిపిల్లి సన్యాసి నాయుడు మండల తహసిల్దార్‌కి సోమవారం ఫిర్యాదు చేశారు. రాజాంకు చెందిన రేషన్ డీలర్ తనకు వికలాంగురాలైన తన తల్లికి సరుకులు ఇవ్వకపోవడంతో అవి రద్దు అయిపోయాయని తెలిపారు. పలు గ్రామాల్లో డీలర్లు కూడా వికలాంగుల ఇళ్లకు సరుకులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను దిక్కరిస్తు డీలర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

వినతిపత్రం చూపుతున్న వికలాంగుడు సన్యాసినాయుడు

నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని రాజుపాలెం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఫ్లాట్ , ఇల్లు కోల్పోయిన వారికి గజాల్లో లెక్కించి నాలుగు రెట్లు నష్టపరిహారానికి ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండలం కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ రాజుపాలెం సర్వే నంబరు 61, 62లో పై వంతెన నిర్మాణానికి భూములు స్వేకరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ప్రకారం ఒక గజం ఎనిమిది వేలు ఉందని, బయట మార్కెట్లో 25 వేల రూపాయలు అమ్మకాలు సాగుతున్నాయని, బయట మార్కెట్ ప్రకారం నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ తప్పుడు ప్రతిపాదనలను సరిదిద్దాలని, నిర్వాసితులకు ఇండ్లు స్థలంతో పాటు, కుటుంబంలో ఒకరికి రైల్వేలో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలం కన్వీనర్ కాళ్ళ తేలయ్యబాబు, నిర్వాసితుడు గ్రైపూరి భాస్కరరావు, చేబోలు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంట్ విజేత జట్టుకు షీల్డ్ ప్రదానం

ప్రజాశక్తి - యలమంచిలి : జిల్లా హాకీ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. విజేతగా నిలిచిన ధ్యానచంద్ టీమ్‌కు జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు ట్రోఫీని అందజేశారు. జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కొఠారు నరేష్ మాట్లాడుతూ హాకీ అసోసియేషన్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సత్యానందం, పల్లా సత్యనారాయణ, శ్రీనివాస మాస్టారు, జివి రెడ్డి, రమేష్ డి మహేష్, జి రాంబాబు, దుర్గారావు పాల్గొన్నారు.

రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు

ప్రజాశక్తి-పరవాడ : ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి, జనసేన మండల ఇన్‌ఛార్జి పంచకర్ల ప్రసాద్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. గర్భవతులకు శ్రీమంతాలు చేశారు. ఏడవ నెల పిల్లలకు అన్నప్రాసన జరిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బుగిడి రామగోవిందరావు, వియ్యపు చిన్న, ఎంపీడీవో రమేష్ నాయుడు, ఐసిడిఎస్ సి.డి.పి.వో లలిత కుమారి, సూపర్‌వైజర్ ఎ. శ్యామల కుమారి పాల్గొన్నారు.

అనకాపల్లి : మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటుందని పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న డిసిసి ఆవరణంలో సోమవారం సమగ్ర ఆరోగ్య ప్రచార పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఎపి గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి ఎం.హైమావతి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణారావు, డిఐఒ చంద్రశేఖర్ దేవ్, ఎపిఎంఒ ప్రశాంతి పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-యస్.రాయవరం : మండలంలోని పలు గ్రామాలు పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపిడిఓ బంగారి సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. గుమ్ములూరు, దార్లపూడి, తిమ్మాపురం, ధర్మవరం పంచాయతీలలో నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు. ధర్మవరం పంచాయతీలో సర్పంచ్ కలిగట్ల రత్నం, ఉపసర్పంచ్ మాణిక్యం, పంచాయతీ పాలక మండలి సభ్యులతో కలిసి చెత్త కుప్పలను తొలగించే పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

గుండె పనితీరుపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో డాక్టర్ డీడీ నాయుడు గుండె పని, తీరు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై వాకర్స్‌కు అవగాహన కల్పించారు. గుండె పోటు అనేది అధిక రక్తపోటు వలన వస్తుందని తెలిపారు. గుండె పోటు వస్తుందని తెలియడానికి సూచనలు మన శరీరం చెమటలు పట్టడం, గుండె వేగం పెరగడం, నిశ్శత్తువ వంటివి వస్తాయని చెప్పారు. ట్రెడ్మిల్ పరీక్ష, 2డీఈ ఎకో పరీక్ష, ఈసీజీ వంటి పరీక్షలు చేసుకుంటే మనకు గుండె పనితీరు తెలుస్తుందని తెలిపారు. అనంతరం డాక్టర్ నాయుడును వాకర్స్ అధ్యక్షులు రాపేటి నారాయణ రావు, కాండ్రేగుల సత్యనారాయణ, ఆడారి మల్లికార్జున రావు,ఎంటి రామారావు, కె గంగరాజు, కె రామకృష్ణారావు, కె వీరభద్రరావులు సాలువాతో సత్కరించారు.

సుంకపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-కోటవురట్ల : గ్రామీణ ప్రాంతంలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకే పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని ఎఎస్ఐ గంగరాజు తెలిపారు. మండలంలోని సుంకపూర్‌లో సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మణికంఠ మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి పెద్దన్న దొర తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి వెండి పట్టీల వేలం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శ్రీకనకదుర్గ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి పట్టీలు వేలంపాట ఆదివారం రాత్రి తిమ్మాపురం నూకంబికా ఆలయం వద్ద జరిగింది. గ్రామానికి చెందిన ఎడల లక్ష్మి శీనువాస్ దంపతులు రూ.80వేలకు ఈ పట్టీలను పాడుకున్నారు. అమ్మవారికి ఈ పట్టీలను దాతలు దమ్ము రాజు జోతి దంపతులు బహూకరించారు. వేలంపాటలో వచ్చిన మొత్తం అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వేలం పాటలో దక్కించుకున్న పట్టీలను తీసుకుంటున్న దృశ్యం

18న ఎంపిపిపై అవిశ్వాస పరీక్ష

ఎంపిటిసిలకు నోటీసులు అందించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-యలమంచిలి

ఉత్కంఠగా ఎదురు చూస్తున్న యలమంచిలి మండల పరిషత్ అధ్యక్షునిపై ఇచ్చిన అవిశ్వాస నోటీసు కార్యరూపం దాల్చింది. అవిశ్వాసంపై బలాబలాలు తేల్చడానికి ప్రత్యక్షంగా అనకాపల్లి ఆర్డీఓ ఆయేషా అధ్యక్షతన అక్టోబరు 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు మండల పరిషత్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి హాజరు కావలసిందిగా సభ్యులకు శని, సోమవారాల్లో నోటీసులు జారీ చేసినట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఓ కె.శ్రీనివాసరావు తెలిపారు.

గత రెండు మూడు నెలలుగా వైసిపి ఎంపిపి గోవిందరావుకు, ప్రస్తుతం జనసేన పార్టీలో ఉన్న వైస్ ఎంపిపి రాజాన శేషగిరిరావుల మధ్య రాజకీయ విభేదాలు చోటుచేసుకున్న సంగతి తెలిందే. మండల పరిషత్‌లో ఏడుగురు ఎంపిటిసి సభ్యులు ఉండగా, వారిలో ఒకరు మరణించారు. మిగిలిన ఆరుగురిలో వైస్ ఎంపిపిన తరపున ఆయనతో కలుపుకొని నలుగురు, ప్రస్తుత ఎంపిపి గోవిందరావు తరపున ఆయనతో కలిపి ఇద్దరు ఉన్నారు. రాజాన శేషగిరిరావు తన మద్దతు ఎంపిటిసిల కుటుంబ సభ్యులతో క్యాంపు రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. ఈ నెల 24న ఆయన నలుగురు సభ్యులతో అనకాపల్లి ఆర్డీఓ, యలమంచిలి ఎంపిడిఓలను కలిసి స్వయంగా అవిశ్వాస నోటీసు అందించిన విషయం విధితమే. అక్టోబర్ 18న జరిగే బలపరీక్షలో కూటమి మద్దతుతో జనసేన అభ్యర్థి రాజాన శేషు అవిశ్వాసం నెగ్గించుకొని ఎంపిపి పదవి దక్కించుకోవడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నారు. జనసేనలో చేరిన మునగపాక ఎంపిపిని తిరిగి వైసిపిలో చేర్చుకునే విధంగా మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు యలమంచిలిలోనూ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారా? అని రాజకీయ పరిశీలకులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

ఎంపిపి గోవిందరావు, వైస్ ఎంపిపి-2 శేషగిరిరావు

అవిశ్వాసం నెగ్గితే గోవిందరావు ఎంపిపి పదవి కోల్పోతారు

ఆర్డీఓ ప్రకటించిన అక్టోబరు 18న జరిగే మండల పరిషత్ సమావేశంలో అవిశ్వాస తీర్మానం నెగ్గితే ప్రస్తుత ఎంపిపి గోవిందరావు పదవీచ్యుతులవుతారని ఇన్‌ఛార్జి ఎంపిడిఓ శ్రీనివాసరావు సోమవారం ప్రజాశక్తికి తెలిపారు. మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు వైస్ ఎంపిపి-1 రాజాన శేషు తాత్కాలిక ఎంపిపిగా నియమించబడే అవకాశం ఉందని చెప్పారు.

ఎంపిపి పదవిని దక్కించుకుంటాం : శేషు

వైస్ ఎంపిపి రాజాన శేషు ఫోన్‌లో ప్రజాశక్తితో మాట్లాడుతూ ఎంఎల్ఎ అండదండలతో ఎంపిపి పదవి దక్కించుకుంటామని తెలిపారు. మెజారిటీ ఎంపిటీసీలు కుటుంబ సభ్యులతో అజ్ఞాతంలోనే ఉండి 18న జరిగే మండల పరిషత్ సమావేశానికి హాజరౌతామని చెప్పారు.

న్యాయం చేస్తారనుకుంటే బైండోవర్ కేసు పెట్టారు

ప్రజాశక్తి-కోటవురట్ల : భూమిని రీ సర్వేలో తనకు జరిగిన అన్యాయంపై న్యాయం చేస్తారని రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తే న్యాయం చేయకపోగా తనపై బేండోవర్ కేసు నమోదు చేశారని మండలంలో అన్నవరం గ్రామానికి చెందిన పైల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలో అన్నవరం గ్రామంలో సర్వేనెంబర్ 259లో 14 సంవత్సరాలుగా పైల నాగేశ్వరరావు 2.50 ఎకరాలు కొండ పోరంబోకు భూమి సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. సమీపంలో భూమిని గతంలో మిలటరీ ఉద్యోగికి 9.98 ఎకరాలు కేటాయించారు. రీ సర్వేలో రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు చేసి పైల నాగేశ్వరరావు సాగు చేసుకుంటున్న భూమిని మిలటరీ ఉద్యోగి వారసుల పేరుతో నమోదు చేశారు. ఈ విషయంపై పలుమార్లు మండల రెవెన్యూ, జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా, ఎంఎల్ఎసిలో సమస్య పరిష్కరిస్తామని కార్యాలయానికి రప్పించి పలుమార్లు కార్యాలయం చుట్టూ తిప్పించారు. ఇప్పుడు తనపైనే బైండోవర్ కేసు నమోదు చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ భూమే తన కుటుంబ జీవనాధరమని, తనకు న్యాయం చేయాలని నాగేశ్వరరావు కోరుతున్నారు. ఈ విషయంపై తహశీల్దార్‌ను వివరణ కోరగా మిలటరీ ఉద్యోగికి 9.98 ఎకరాలు రికార్డులు ఉన్న మాట వాస్తవమేనని, అందులో 50 సెంట్లు పైల నాగేశ్వరరావు ఆక్రమించుకున్నారని వచ్చిన ఫిర్యాదుతో విచారణ నిమిత్తం బైండోవర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమగ్ర విచారణ అనంతరం చర్యలు చేపడతామని చెప్పారు.

రికార్డులు పరిశీలిస్తున్న తహశీల్దారు

యుద్ధ ప్రాతిపదికన కాజ్‌వే నిర్మాణం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట, మండలం విజయరామరాజు పేట, తాచేరు కాజ్‌వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. కాజ్వే నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాజ్‌వే నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరయ్యాయని, ఇవి చాలకపోతే మరో ఐదు పది లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామని చెప్పారు. కొంత ఆలస్యమైనా నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులను, కాంట్రాక్టర్ను ఆదేశించారు. వచ్చిన నీరు కిందికి పోయేలా తూములు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కంటే కాజ్వే ఎత్తు పెంచాలని సూచించారు. 48 గంటల్లో పాదచారులు, ద్విచక్ర వాహనాల రాకపోకలకు రోడ్డు అందుబాటులోకి తెస్తామన్నారు. బిఎన్ రోడ్డు మరమ్మతులు, శాశ్వత వంతెనల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వడ్డాది పెద్దేరు డైవర్షన్ రోడ్డును కూడా పరిశీలించారు. దీనికి రూ.7 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి జేఈ సాయిశ్రీనివాస్, కూటమి నాయకులు సత్యనారాయణ, ఎంవివి సత్యనారాయణ, జి.కోటేశ్వరరావు డి.అప్పలనాయుడు, ఎస్.శ్రీరామమూర్తి, దొండా సన్యాసిరావు, దొండా గిరిబాబు, సింగంపల్లి రమేష్ పాల్గొన్నారు.

ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

అంత్యక్రియలకు అవస్థలు

పెద్దేరు కాలువ ప్రవాహం దాటి వెళ్లాల్సిన దుస్థితి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో సరైన స్మశాన వాటిక లేక కొన్ని కులాలు, మతాలవారు అంత్యక్రియలకు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. దళితులు, దేవాంగులు, స్వర్ణకారులు, కుమ్మరులలో ఎవరైనా చనిపోతే పెద్దేరు కస్పా కాలువ నీటి ప్రవాహం దాటి మృతదేహాన్ని మోసుకు వెళ్ళాల్సి వస్తోంది. వడ్డాది కొత్తూరులో ముత్యాల గణేష్ అనే వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గణేష్ మతదేహాన్ని ఖననం చేసేందుకు బంధుమిత్రులు గుండెలలోతు నీటిలో దిగి శవపేటికను మోసుకు వెళ్లారు. ఖననం చేసేందుకు అక్కడ సరైన స్థలం కూడా లేక ఇబ్బంది పడ్డారు. తప్పులు, డొంకల్లో అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. వర్షం కురుస్తే ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించడానికి పెద్ద సాహసమే చేయాలని వాపోతున్నారు. గ్రామ పెద్దలు, పంచాయతీ అధికారులు అంత్యక్రియలు నిర్వహించేందుకు అనువుగా ఉండే తగిన స్థలాన్ని కేటాయించాలని సంబంధిత వర్గాల వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రమాజ్యోతికి సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా విద్యాశాఖ కార్యాలయ సహాయ సంచాలకురాలు జి రమాజ్యోతిని సోమవారం సత్కరించారు. సుమారు 39 ఏళ్ల పాటు వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసిన రమాజ్యోతి ఇటీవల జిల్లా ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ గిడ్డి అప్పారావు నాయుడు, డిప్యూటీ డిఇఒ పొన్నాడ అప్పారావు, పరీక్షల విభాగం సహాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ పెనుమత్స కృష్ణంరాజు, పర్యవేక్షకులు రామలింగేశ్వరరావు, పార్వతి, వెంకటేశ్వరరావు, ఎమ్మెస్ ప్రసాద్, సాంబ, భాగ్యరాజ్, సంతోష్ పాల్గొన్నారు.

వైసిపి డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మునగపాక : డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను స్థానిక బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో సోమవారం వైసిపి నాయకులు ఆవిష్కరించారు. ఇందులో పాల్గొన్న వైసిపి అనకాపల్లి జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ పసాద్ మాట్లాడుతూ అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తల కోసం ఈ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, లోవర సుజాత, జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, శీరా రమణమ్మ పాల్గొన్నారు.

పరవాడ : డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణను స్థానిక వైసీపీ కార్యాలయంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను గుర్తించిన పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వారికి మనోధైర్యం కలిగించేందుకు ఈ డిజిటల్ బుక్‌ను ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోన రామారావు, చుక్క రాము నాయుడు, వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్ పాల్గొన్నారు.

చీడికాడ : మండలంలోని బైలపూడి గ్రామంలో వైసిపి నాయకులు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కురచా జయమ నారాయణమూర్తి, వైసిపి నాయకులు గొల్లవెల్లి రాజుబాబు, ధర్మశెట్టి కొండబాబు, పరవాడ మహేష్, రామారావు, సన్యాసినాయుడు, గంగ శేషు గొల్లవెల్లి స్వామి నాయుడు పాల్గొన్నారు.

మధురవాడ : వైసిపి డిజిటల్ బుక్ పోస్టర్‌ను సోమవార ఎండాడ పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మజ్జి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీను మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, తమకు జరిగిన కష్టం, నష్టాలను దీనిలో తగిన ఆధారాలతో నమోదు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, స్థానిక నేతలు పోతిన ప్రసాద్, పోతిన శ్రీనివాసరావు, పోతిన హనుమంతురావు, కోరాడ శంకరరావు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలి

- గిరిజనుల ర్యాలీ

నినాదాలు చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి -రోలుగుంట:గిరిజనేతరులకు ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలని ఆర్ల నుండి పనసలపాడు వరకు ఆదివాసి గిరిజనులు ర్యాలీ చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు వాసు, పివిటిజి కొందు ఆదివాసి గిరిజన సంఘం రోలుగుంట మండల అధ్యక్షులు కామేశ్వరరావు మాట్లాడుతూ, రోలుగుంట మండలం పనసలపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్.8-1.6-9లో సెటిల్మెంట్ ఫెయిర్ అడంగల్ ప్రకారం గేమ్మిల సింగం దొర పేరు మీద ఉందన్నారు. ఈ భూమిని జగనన్న రీ సర్వేలో రెవిన్యూ అధికారి గిరిజనేతరులతో కుమ్మక్కయి వారికి పట్టాలు ఇచ్చారన్నారు. సర్వే నెంబర్ 6-1లో పది కుటుంబాల గిరిజనులు నాలుగు ఎకరాల భూములలో 50 సంవత్సరాలుగా సాగులో ఉన్నారన్నారు. సాగులో లేని గిరిజనేతర స్థానికేతర భగవతి మైత్రి కుమారికి పట్టాలిచ్చారన్నారు. ఈ పట్టాలను రద్దు చేయాలన్నారు. 2023 సంవత్సరంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా. నర్సీపట్నం ఆర్డిఓ స్వయానా పనసలపాడు రెవెన్యూ భూములను సందర్శించారన్నారు. ఈ భూములపై ఎవరికి పట్టాలు ఇవ్వమని, డిస్పుట్ రిజిస్టర్లో నమోదు చేసి రోలుగుంట ఎంఆర్ కార్యాలయంలో ఉంచామని ఎండార్స్మెంట్ ద్వారా తెలియపరిచి ఉన్నారన్నారు.ఈ విషయంపై వివిధ పత్రికలు జాతీయ మీడియా కథనాలతో ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ మానవ హక్కుల కమిషన్. అనకాపల్లి జిల్లా కలెక్టర్ను. పనసలపాడు భూములపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారన్నారు. ఈ భూ సమస్యపై ఆర్డిఓ, తహాశీల్దార్లు రికార్డులను పరిశీలించి కలెక్టర్కు నివేదిక పంపించారన్నారు. సెటిల్మెంట్ పేరడంగల్ ప్రకారం సింగన్న దోర ఉందని,. ఈ భూమి జరాయితిగా నమోదు చేసి ఉందన్నారు. సివిల్ కోర్టులో పరిష్కారం చేసుకోవాలని ఉందని, స్థానిక రెవిన్యూ అధికారికి ఎటువంటి అధికారాలు లేవని కలెక్టర్కి నివేదిక పంపారన్నారు. ఎటువంటి రికార్డులు లేకపోయినా రెవిన్యూ అధికారి గిరిజనేతలకు పట్టాలిచ్చారన్నారు. పట్టాలచ్చిన తహాశీల్దార్పై చర్యలు తీసుకోవాలన్నారు.

రైతులకు మెరుగైన సేవలు

పిఎసిఎస్ అధ్యక్షులు బుజ్జి

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యం అని సొసైటీ అధ్యక్షులు బుజ్జి అన్నారు. నక్కపల్లి సొసైటీ వద్ద సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ, సొసైటీ అందిస్తున్న సేవలను రైతులుకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో రైతులు వద్దకే బ్యాంకు అనే కార్యక్రమానికి ఇటీవల శ్రీకారం చుట్టామన్నారు. సొసైటీ పరిధిలో 13 గ్రామాలు ఉన్నాయని, బ్యాంకు సిబ్బందితో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి బ్యాంకు అందిస్తున్న రుణాలు సక్రమంగా చెల్లించడంతో ఉపయోగాలు, చెల్లించకపోవడంతో కలుగు నష్టాలను రైతులకు వివరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. నక్కపల్లి సొసైటీకి సంబంధించి 3900 మంది సభ్యులుగా ఉన్నారని, వారిలో 2300 మంది ఎటువంటి లావాదేవీలు చేయలేదని,1640

మాట్లాడుతున్న బుజ్జి

మంది రైతులు రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లించలేదని వెల్లడించారు. మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సొసైటీ ద్వారా రైతులకు 7 శాతం వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందని, నిబంధనల మేరకు తీసుకున్న రుణాన్ని సొసైటీకి చెల్లించినట్లయితే,4 శాతం వడ్డీ తిరిగి రైతు అకౌంట్ లలో జమ అవుతుందన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించకపోతే 13 శాతం వడ్డీ రైతుపై భారం పడుతుందన్నారు. రైతులందరూ రుణాలను సకాలంలో చెల్లించి, సొసైటీ అందిస్తున్న లబ్ది పొందాలని కోరారు. ప్రస్తుతం ఎకరానికి 5 లక్షలు, గహ రుణాల పై 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందని, దీనిని 10 లక్షలు పెంచి ఇవ్వడం కోసం సెంట్రల్ బ్యాంకును కోరుతామన్నారు. ఫిక్సిడ్

డిపాజిట్ లపై 8 శాతం వడ్డీ ఇవ్వడం జరుగుతుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీలో లావాదేవీలన్నీ కంప్యూటరీకరణ ద్వారా జరుగుతున్నాయని, అవినీతికి తావు లేదన్నారు. గతంలో జరిగిన లావాదేవీల పై ఏమైనా అనుమానాలు ఉంటే విచారణ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కోసూరి శ్రీనివాసరావు, మనబాల కొండబాబు, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, ఆకేటి గోవిందరావు, సిహెచ్ రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు), కే.నూకరాజు, కే శ్రీనివాస్, కొప్పిశెట్టి శ్రీను, గణేష్, రైతులు పాల్గొన్నారు.

సకాలంలో పంట రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి-గొలుగొండ:సకాలంలో రైతులు పంట రుణాలను వాయిదాల్లో చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రాయితీలను సద్వినియోగపర్చుకోవాలని చోద్యం పిఎసిఎస్ చైర్మన్ చిటికెల సాంబమూర్తి సూచించారు. మండల కేంద్రంలో పిఎసిఎస్ వద్ద సభ్యులతో సోమవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. గొలుగొండ పిఎసిఎస్ ద్వారా వివిధ రకాలైన పంట రుణాలు నాలుగు కోట్ల రూపాయలు ఇప్పటివరకు అందించామన్నారు. వాటిని సకాలంలో తిరిగి చెల్లించి వాటి ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. సభ్యులు సొసైటీలో రుణాలపై ఏం జరుగుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రేగుబల్ల శివ, కొరుప్రోలు నూకరాజు, టిడిపి నాయకులు అప్పలనాయుడు, సుర్ల బాబ్జి, కార్యదర్శి మూర్తి, పలు గ్రామాలకు చెందిన సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి సారె ఊరేగింపు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సీహెచ్. నాగాపురం గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం అమ్మవారి సారే ఊరేగింపు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బిందులు, స్వీట్లు అమ్మవారికి సమర్పించారు. డప్పు వాయిద్యాలు, బాణాసంచా నడుమ ఈ కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, టిడిపి నాయకులు బొప్పన ప్రసాద్, సత్తిబాబు, ఎర్ర వరహాలు, కలం రామారావు పాల్గొన్నారు.

జిఎస్టిపై అవగాహన

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది జంక్షన్లో ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు సోమవారం పలు దుకాణాల వద్దకు వెళ్లి నూతన జీఎస్టీ స్లాబులు, సంస్కరణలపై వ్యాపారులకు వినియోగదారులకు అవగాహన కల్పించారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, ఎంపీడీవో శివప్రసాద్, ఈవో లవరాజు, కోరుకొండ కామలక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి వరుణ్ బజాజ్ షో రూం, రింగ్ రోడ్ ప్రాంతంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ టి.శేషాద్రి, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ జి.మనోహర్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 సంస్కరణల మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ నుంచి ఏవి రమణ, ఎం వి ఐ అమత కుమారి, ఆటోమొబైల్ వ్యాపారులు పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని లైనుకొత్తూరు పంచాయతీ వెలుగు కార్యాలయంలో జిఎస్టి-2 ప్రచార సభ సోమవారం జరిగింది. జిల్లా కమర్షియల్ అధికారి స్వర్ణలత పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె.శ్రీనివాసరావు, వెలుగు అధికార్లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, పంచాయతీ అధికార్లు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : స్థానిక టీడీపీ కార్యాలయంలో జిఎస్టి 2.0 కరపత్రాలను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, టిడిపి నాయకులు బొద్దపు ప్రసాద్, తాతయ్యబాబు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండల కేంద్రంలో సోమవారం జీఎస్టీ కోఆర్డినేటర్ ఎం.వి.ఎస్.వి.కేదారేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు ఆధ్వర్యంలో పలు దుకాణాలను అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అవినాష్ పాల్గొన్నారు.

నక్కపల్లిలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మంత్రి అనిత

పద్మనాభం.: మండలంలోని దుకాణ యజమానులకు, కొనుగోలుదార్లకు, మండల కాంప్లెక్స్ ప్రాంగణంలోని మహిళా మార్టు సిబ్బందికి ఎంపిడిఒ రూపేష్, తహాశీల్దార్ ఆనందరావు, ఎసిటిఒ రవి జిఎస్టి సవరణలపై అవగాహన కల్పించారు.

గాజువాక: గాజువాక వర్తక సంఘం హోల్సేల్ వ్యాపారులకు సర్కిల్ 3 అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసులో సోమవారం జిఎస్టిపై అవగాహన కల్పించారు. ఏయే. వస్తువులపై ఎంతెంత తగ్గింపు వచ్చిందనే విషయమై వివరించారు గాజువాక వర్తక సంఘం గౌంవాధ్యక్షులు పిపిఎస్ నాగేశ్వరరావు., వర్తక సంఘం నేతలు, వ్యాపారవేత్తలు, 66వ వార్డు మార్కెట్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలో ఉద్దండపురంలో జీఎస్టీ తగ్గింపు పై రైతులకు వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీనివాస్,సాయి కుమారి పాల్గొన్నారు.

నక్కపల్లి:జీఎస్టీ తగ్గింపు పై కరపత్రాలను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు. నక్కపల్లి లో తన క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం అధికారులు,నాయకులతో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ప్రోటోకాల్ పాటించ లేదు'

ప్రజాశక్తి-రావికమతం:ప్రజా ప్రతినిధిగా కొనసాగు తున్న తమకు అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సమాచారం ఇవ్వలేదని, ప్రోటోకాల్ ను ఉల్లంఘిస్తున్నారని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ప్రజాప్రతినిధులకు సమాచారం అందజేయాలని ఆదేశించినప్పటికీ అధికారులు ఆ దిశగా చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమను ప్రజాప్రతినిధులుగా ఓటు వేసి ఎన్నుకున్నారని, అవమాన పరచడం చాలా బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధులు కాని వారిని కార్యక్రమాల్లో పాల్గోనడం తగదన్నారు. కవగుంట పంచాయితీలో కవ్వగుంట, బుడ్డిబంద గ్రామాల్లో నేటి వరకు రేషన్ కార్డులు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాప్రతినిధులకు ప్రతి కార్యక్రమానికి సమాచారం అందజేయాలని, లేని పక్షంలో ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న బండారు

ప్రజాశక్తి-మాడుగుల:దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని సోమవారం దుర్గమ్మను శాసన సభ్యులు బండారు సత్య నారాయణమూర్తి, మండల పరిషత్ అధ్యక్షులు తాళ్లపురెడ్డి వెంకట రాజారాం, ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు దర్శించుకున్నారు. అనంతరం శాసనసభ్యులు బండారుకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమం లో దేవీ ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు, దంగేటి సూర్యారావు, సివిల్ ఆర్టీసీ మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసులు అదుపులో ఉన్న వీసం

వైసిపి నేత వీసం అరెస్ట్

ప్రజాశక్తి- నక్కపల్లి:వైసిపి నేత,కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ను పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలో రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన శాంతియుత రిలే దీక్షా శిబిరానికి సోమవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత రావడంతో, ముందస్తు చర్యలో భాగంగా వీసం ను పోలీసులు అదుపులో తీసుకున్నారు.

జ్ఞాపికను ఇస్తున్న డైరెక్టర్

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర సోమవారం కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వినాయక చిత్రాన్ని బహుకరించి సాలువాతో సత్కరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున బలమైన అభ్యర్థులను నిలబెట్టేలా ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని హరిప్రసాద్ సూచించినట్లు సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్ నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

స్పీకర్ అయ్యన్న పాత్రుడు

నర్సీపట్నంలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న

ప్రజాశక్తి -నర్సీపట్నం:గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించి, కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి స్పీకర్ అయ్యన్న సూచించారు. సోమవారం ఏరియా ఆసుపత్రిలో స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, వైద్యులు, సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి అందజేసే సేవలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో గర్భిణీలకు 2.10 కోట్లతో వసతి గృహం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు, ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తే ఏజెన్సీ సహా మైదాన ప్రాంతాల ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు, గ్రామీణ ప్రాంతాలలో ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీల పట్ల అప్రమత్తంగా ఉండాల్సి ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీవి రమణ, సూపర్డెంట్ డాక్టర్ సుధా శారద, తహసిల్దార్ రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మాడుగుల: మహిళల ఆరోగ్య పరిరక్షణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాయని, అందుకు అనుగుణంగాస్వస్థ్ నారీ సశక్త్ పరివార్‌లో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి ముఖ్య అతిథి గా శాసన సభ్యులు హాజరై మహిళలకు ఈ కార్యక్రమం ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో మహిళ ఆరోగ్యం గా ఉండాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని అన్నారు. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ బి. చంద్ర శేఖర్, ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పుట్టా గంగయ్య, పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గా రావు, కింతలి పిఏసిఎస్ అధ్యక్షులు ఉండురు దేముడు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ భీశెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాడుగులలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

వసంతాలను భక్తులపై జల్లుతున్న అర్చకులు

ఉపమాకలో వైభవంగా వసంతోత్సవం

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం వసంతోత్సవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై అధిష్టంపజేసి గ్రామ తిరు సేవ నిర్వహించారు. గ్రామ తిరు వీధి సేవలో భక్తులు ఒకరిపై ఒకరు వసంతాన్ని జల్లుకుంటూ ఎంతో ఉత్సాహంతో వసంతోత్సవ మహోత్సవాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై అవగాహన

ప్రజాశక్తి-రావికమతం:ఆయుర్వేద వైద్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నవోదయ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జె.చంద్రశేఖర్ పట్నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని నవోదయ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి.స్టార్ ఆయుర్వేదిక్ సంస్థ వైద్యాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ, ఆయుర్వేద ఉత్పత్తులపై అవగాహన పెంచుకోవాలన్నారు.ప్రతి మనిషిలో వాతం, పిత్త, కఫం మూడు దోషాలు ఉంటాయన్నారు.వి.స్టార్ వైద్యాధికారి హరి ప్రసాదు, సంస్థ ప్రతినిధులు పలువురు నవోదయ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ చంద్రశేఖర్ పట్నాయక్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావికమతం సర్పంచ్ గెంజి మోదినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హోంమంత్రి అనిత

'మేక్ యువర్ స్పీచ్ అండ్ ఇంప్రెస్సివ్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -నక్కపల్లి:అనకాపల్లి మండలం పాటిపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు విల్లూరి ఉమామహేశ్వరరావు రచించిన మేక్ యువర్ స్పీచ్ అండ్ ఇంప్రెస్సివ్ పుస్తకాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం నక్కపల్లిలో క్యాంప్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ఉమామహేశ్వరరావును హోం మంత్రి అనిత అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి (డిఇఓ) జి. అప్పారావు నాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-జి.మాడుగుల: మండలంలో వంతల పంచాయితీ పెదవలస గ్రామంలో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ జి.వద్య, వైస్ సర్పంచ్ తిరుపతమ్మ సోమవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ, ఈ డ్రైనేజీ కాలువ లేక వర్షం నీరు ఇంటిముందే నిలువ ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కృష్ణమూర్తి, వార్డు సభ్యులు భీమన్న, చిన్న నూకరాజు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు హరి, కార్యదర్శి చిట్టి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 45వ వార్డు ఎస్ఆర్ నగర్ టిడ్కో గృహసముదాయంలో సమస్యలను పరిష్కరించి, అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సిపిఎం కంచరపాలెం జోన్ నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి ఐదో జోనల్ కార్యాలయం వద్ద కాలనీ వాసులతో ధర్నా నిర్వహించారు. కాలనీలో ప్రభుత్వ స్కీం ఇళ్లకు విద్యుత్, రిజిస్ట్రేషన్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. జోనల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనచేయడంతో జెడ్‌సి రాము, ఎపిడి స్పందించి, బయటకు వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జెడ్‌సి రాము హామీనిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం కంచరపాలెం జోన్ నాయకులు రాజు, గౌరీశ పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న ఎస్ఆర్ నగర్ వాసులు

ప్రత్యేక రేషన్ డిపో మంజూరు చేయాలి

గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి-దేవరాపల్లి : చింతలపూడి పంచాయతీలోనే రేషన్ ఇచ్చే విధంగా పంచాయతీకి ప్రత్యేక రేషన్ డిపోను మంజూరు చేయాలని కోరుతూ ఆ పంచాయతీ పరిధి సమ్మెద చింతలపూడి, వంతి వానిపాలెం గ్రామాల గిరిజనులు తమ గ్రామాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అనంతరం పిజిఆర్ఎస్‌లో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న మాట్లాడుతూ తామరబ్బ, చింతలపూడి పంచాయితీలకు అనేక సంవత్సరాల నుండి ఒకే రేషన్ డిపోలో సరుకులు ఇస్తున్నారని తెలిపారు. దీని వల్ల చింతలపూడి పంచాయితీలో ఉన్న దాదాపుగా 12 గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలతో అప్పటి తహసీల్దార్ రమేష్ బాబు చింతలపూడి పంచాయితీలోని చివరి గ్రామాలకు వరకు కాలి నడకన వెళ్లి సర్వే చేశారని తెలిపారు. ఈ సర్వేలో చింతలపూడి పంచాయతీకి సుమారు 385 రేషన్ కార్డులు ఉన్నాయని, చివర గ్రామాలైన బోడ గరువు, నేరేళ్లపూడి వంతివానిపాలెం గ్రామాలకు రేషన్ డిపోకు సుమారు 12 కిలోమీటర్లు దూరం ఉంటుందని, దీని వల్ల చింతలపూడి పంచాయతీలో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పంచాయితీకి అదనంగా రేషన్ డిపో మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారని చెప్పారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఈ ప్రక్రియ ఆగిపోయిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మళ్లీ రెండు పంచాయితీలకు కలిపి ముకుందపురం గ్రామంలోనే ఒకే దగ్గర రేషన్ ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చింతలపూడి పంచాయతీకి ప్రత్యేక రేషన్ డిపో మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో డి.శ్రీను, యం.ఎర్రునాయుడు, డి.దేవి, డి.ఉమ, వి.వెంకటేష్, టి.రాములమ్మ, కె.గౌరునాయుడు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న గిరిజనులు

కార్మికులకు పని గంటల పెంపుపై నిరసన

ప్రజాశక్తి - కశింకోట : కార్మికులకు 8 గంటల పని విధానానికి బదులు 13 గంటల పని విధానాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకు రావడంపై సిఐటియు ఆధ్వర్యాన సోమవారం కశింకోటలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి డి.డి.వరలక్ష్మి మాట్లాడుతూ మేడే స్ఫూర్తికి వ్యతిరేకమైన కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి యాజమాన్యాలకు అనుకూలంగా కొత్త చట్టాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. దీనికి కొనసాగింపుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 13 గంటల పని విధానాన్ని, మహిళలు రాత్రిపూట షిఫ్టులలో కూడా పనిచేయాలని చట్టం చేయడం దారుణమన్నారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఈ.ఎస్.ఐ. ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర సెలవులు, ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వయసుతో సంబంధం లేకుండా పసి కందులపై, వృద్ధ మహిళలపై కూడా అత్యాచారాలు, లైంగిక హింసలు జరుగుతుందని తెలిపారు. ఇటువంటి సమయంలో మహిళలకు రాత్రి డ్యూటీలకు అనుమతి ఇవ్వడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, శివలక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిఐటియు, ఐద్వా నేతలు, కార్మికులు